Namasthe Telangana Dt 30/01/14

## సిటీఎస్‌ప్లాన్ 2041 ముసాయిదాలో

# మెట్రో రైల్ విస్తరణకు ఛాన్స్

సిటీబ్యూరో, టీమీడియా : హెచ్‌ఎండీఏ ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన సీటీఎస్-2041 ముసాయిదాపై బుధవారం ఉదయం పర్యాటక భవన్‌లో ప్రజారవాణా ప్రాజెక్టుల కార్యాచరణ శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీటీఎస్‌ప్లాన్-2041ముసాయిదాలోని మెట్రో రైల్, ఎంఎంటీఎస్, బీఆర్‌టీఎస్ ప్రాజెక్టు ప్రతిపాదనలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యాదర్శి మహంతి అధ్యక్షతన నిర్వహించగా, మెట్రోరైల్, ఆర్‌టీసీ తదితర శాఖాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత మెట్రో రైల్ 2021, 2031, 2041లోని 360కిలో మీటర్ల స్థానంలో మరిన్ని ప్రాంతాలకు విస్తరించే అంశాన్ని మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్.రెడ్డి ప్రస్తావించారని సమాచారం. ఇప్పటికే సీటీఎస్ ప్లాన్-2041లో 360కిలో మీటర్లను ప్రతిపాదించగా, 2021లో 21 కిలో మీటర్ల విస్తరణను ప్రతిపాదించారు. ఈ తరుణంలో రెండో దశలో ఈసీఐఎల్ తదితర ప్రాంతాలకు విస్తరణ సూచించారని సమాచారం. రాతపూర్వకంగా ఆయా శాఖాధిపతులు ప్రజారవాణా ప్రాజెక్టులపై అభ్యంతరాలు,సలహాలను నివేదించాలని సూచించారని సమాచారం. కార్యక్రమంలో హెచ్‌ఎండీఏ కమిషనర్ నీరబ్ కుమార్‌ప్రసాద్‌తో పాటు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.